**WANotify.org/Telugu**

# WA Notify ఎలా పనిచేస్తుంది

వాషింగ్టన్ ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్‌లు (WA Notify) అనేది COVID-19 వ్యాప్తి చెందకుండా సహాయపడే ఒక ముఖ్యమైన సాధనం. మాస్కు ధరించడం, దూరం పాటించడం మరియు టీకాలు వేయించుకోవడం వంటివి మాదిరిగానే, WA Notify అనేది మన వాళ్ళను రక్షించే ఒక గొప్ప మార్గం.

WA Notify వినియోగదారులు COVID-19కి గురైనట్లయితే వారిని అప్రమత్తం చేయడానికి, స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా, ఎటువంటి వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకుండా పని చేస్తుంది. **ఇది పూర్తిగా ప్రైవేట్, మరియు మీరు ఎవరని లేదా మీరు ఎక్కడికి వెళ్తున్నారు అనేది తెలీదు లేదా ట్రాక్ చేయదు.**

ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్ టెక్నాలజీని ఎంత మంది వ్యక్తులు ఉపయోగిస్తే అంత ఎక్కువ ప్రయోజనం అని అధ్యయనాలు చెబుతున్నాయి. WA Notifyని ఉపయోగిస్తున్న కొద్ది సంఖ్యలో ప్రజలు కూడా అంటువ్యాధులు మరియు మరణాలను తగ్గిస్తారని వాషింగ్టన్ రాష్ట్రంలోని డేటా నమూనాలు చూపిస్తున్నాయి.

## మీ ఫోన్‌కు WAనోటిఫైని జోడించండి

**మీ ఐఫోన్‌లో:**

1. సెట్టింగ్‌లకు వెళ్లండి
2. ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్‌లకు క్రిందికి స్క్రోల్ చేయండి
3. "టర్న్ ఆన్ ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్స్" పై క్లిక్ చేయండి
4. యునైటెడ్ స్టేట్స్ ఎంచుకోండి
5. వాషింగ్టన్ ఎంచుకోండి

**మీ ఆండ్రోయిడ్ లో:**

1. ఆండ్రాయిడ్ ఫోన్‌లో, గూగుల్ ప్లే స్టోర్ కు వెళ్లండి
2. యాప్‌ని సులభంగా కనుగొనడానికి WA ఎక్స్పోజర్ నోటిఫికేషన్లు అని శోధించండి
3. వాషింగ్టన్ ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్ల యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి

## మీరు మీ ఫోన్‌కు WA NOTIFY ని జోడించిన తర్వాత

COVID-19 వ్యాప్తిని నివారించడంలో ఇది ఎలా పనిచేస్తుందో ఇక్కడ ఉంది.

**1**



వారి స్మార్ట్‌ఫోన్‌లలో WA Notify ఉపయోగిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు సమీపంలో ఉన్నప్పుడు, వారి ఫోన్‌లు బ్లూటూత్ ఉపయోగించి యాదృచ్ఛిక కోడ్‌లను మార్పిడి చేసుకుంటాయి. **లొకేషన్ ట్రాకింగ్ లేదా వ్యక్తిగత సమాచార మార్పిడి లేకుండా కోడ్‌లు పూర్తిగా అనామకంగా ఉంటాయి.**

**2**




ఎవరైనా ల్యాబ్-ధృవీకరించిన పరీక్ష ద్వారా COVID-19కి పాజిటివ్ అని తేలితే, పబ్లిక్ హెల్త్ వారికి వెరిఫికేషన్ లింక్ టెక్స్ట్ మెసేజ్ మరియు/లేదా పాప్-అప్ నోటిఫికేషన్‌ను పంపుతుంది. ప్రత్యామ్నాయంగా, ఇంట్లో పాజిటివ్ పరీక్ష కోసం వినియోగదారు వెరిఫికేషన్ కోడ్‌ను అభ్యర్థించవచ్చు.

**3**



పాజిటివ్ అని వచ్చిన వ్యక్తి **లింక్‌పై క్లిక్ చేసి** లేదా నోటిఫికేషన్‌ను నొక్కి, యాప్‌లో తమ ఫలితాన్ని నిర్ధారించడానికి **అన్ని దశలను అనుసరిస్తారు.**

**4**



**ఇటీవల COVID-19కి పాజిటివ్‌గా పరీక్షించిన అనామక WA Notify వినియోగదారు** సమీపంలో ఉన్నట్లయితే మరియు వారి ద్వారా గురైనట్లయితే WA నోటిఫై వినియోగదారులు COVID-19కి గురైనట్లు నోటిఫికేషన్‌ను అందుకుంటారు.

**5**




నోటిఫికేషన్‌లలో మిమ్మల్ని మరియు ఇతరులను రక్షించుకోవడానికి తర్వాత ఏమి చేయాలనే దాని గురించిన సమాచారానికి లింక్ ఉంటుంది. **ఎవరు పాజిటివ్‌గా తేలారు లేదా ఎక్కడ గురయ్యారు అనే దాని గురించి వాటిలో ఎటువంటి సమాచారం ఉండదు.**